క్లుప్తంగా

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

సంస్థాన్ నారాయణపురం: తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జెడ్పీ సీఈఓ ఎస్.శోభారాణి అన్నారు. గుడిమల్కాపురం, సంస్థాన్ నారాయణపురం గ్రామాలను మంగళవారం సందర్శించారు. గుడిమల్కాపురంలో బోరును, నర్సరీని పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ కె. ప్రమోద్‌కుమార్, ఎంపీఓ పీ.జనార్దన్‌రెడ్డి, సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఏపీఓ ప్రశాంతి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్లలో గ్రామ దేవాలయాల ఉత్సవాలు మంగళవారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీచండీకాంబా సోమేశ్వర స్వామి, శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయాల ఉత్సవ మూర్తుల విగ్రహాలను గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో గణపతి పూజ, అవాహిత మండప, దేవతల ధాన్యదివాసం, సకల దేవతాహోమాలను నిర్వహించారు. స్వస్తి వాచనం, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, ఋత్విగ్వరణం, దీక్ష కంకణధారణ, అఖండ దీపాస్థాపన, అంకురార్పణం, వాస్తు, నవగ్రహ, అష్టదిక్పాలక, మోగిని, పంచ బ్రహ్మ, క్షేత్రపాలక, అగ్నిప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు. ఇరుకుల్ల శ్రీనువాసులు–లావణ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మ పండుగ



జలబిందెలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

భువనగిరి రూరల్ : మండలంలోని రెడ్డి నాయక్ తండాలో మంగళవారం దుర్గమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఎత్తుకుని వెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్, మాజీ సర్పంచ్ మంజి నాయక్, రఘు నాయక్, టీకం నాయక్, భాస్కర్‌నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా రమేష్



మోటె రమేష్

రామన్నపేట : కాంగ్రెస్ సేవాదళ్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా రామన్నపేటకు చెందిన మోటె రమేష్‌ను నియమిస్తూ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామంలో మంగళవారం ఓబులేశ్వర లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, బొల్లెపల్లి కుమార్, మాజీ ఎంపీటీసీ బింగి జంగయ్య, అంజయ్య, పిట్టల వెంకటేశం, ఉడుత శ్రీశైలం అశోక్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎర్ర వెంకటేశం, చాడ నర్సింహ, పగిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, మహేందర్‌రెడ్డి, నరిసింహారెడ్డి పాల్గొన్నారు.
యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మంగళవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యనారాయణ, గోపగాని ప్రసాద్, కర్రె బీరు మల్లయ్య, జహంగీర్, సిద్దులు, శ్రీకాంత్, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

మోత్కూరు : విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని పాడిచేడు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జిట్ట బుచ్చమ్మ తన పాడి గేదెను మేపుతుండగా పొలంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది.

ఆంగ్ల భాష దినోత్సవం

భువనగిరి : ఆంగ్ల భాషపై పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో అంతర్జాతీయ ఆంగ్ల భాష దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సుధ, అధ్యాపకులు కృష్ణయ్య, బాల్‌రెడ్డి,జగన్నాథం, స్నేహలత, అనూష, కనక బాలరాజు పాల్గొన్నారు.

ఘనంగా వీర హనుమాన్ విజయయాత్ర



భువనగిరి : వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న యువకులు



భూదాన్‌పోచంపల్లి : హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్,భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు అంజనా ద్రీ ఆలయంలో ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ సమీపంలో పేరుమాండ్ల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైకు ర్యాలీని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పోత్నక్ రాఘవేందర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో హిందుత్వ వాది చికోటి ప్రవీ ణ్,విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట భానుప్రసాద్,బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ మేకల భానుప్రసాద్,కో కన్వీనర్ శ్రవణ్,సందీప్, వినయ్, నవీన్, రాజ్‌కుమార్, పోలా శ్రీనివాస్‌గుప్తా, మనోహర్, రవీందర్,శ్రీశైలం, వేణు, అనిల్, బాబు, సంతోష్‌రెడ్డి, శ్రీరాములు,పూస శ్రీనివాస్, గణేష్, కీర్తిరెడి తదితరులు పాల్గొన్నారు.
భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనాజీపురం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కష్టారెడ్డి, నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, వల్దాస్ రాజ్ కాళభైరవ, చిరిక సురేష్‌రెడ్డి, ఎడ్ల శ్రీను, చిక్కుల వెంకటేష్, అంకర్ల మురళి, నాఱెం కష్టాగౌడ్, కంచి మల్లయ్య, జిలుగు సతీష్ పవన్, శ్రీనివాస్ గౌడ్, ఏదునూరి మల్లేశం, ప్రభాకర్, లక్ష్మయ్య, రాఘవేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మైలారం వెంకటేష్, రమేష్ గౌడ్, జంగయ్య, మల్లికార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.
చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని శ్రీ పాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన శోభా యాత్ర ఆకర్షణగా నిలిచింది. బ్యాండు మేళాలు, డీజే చప్పుళ్లతో యువత భారీగా ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా శ్రీ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, విజయసతీష్, ఆలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, ప్రధానకార్యదర్శులు పోలో జు శ్రీనివాస్‌చారి, ఊడుగు రమేష్, చిమ మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్, బొబ్బిళ్ల మురళి, పోలోజు శ్రీనివాస్‌చారి(సూర్య), దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సోమవరపు సత్తయ్య, ఊడుగు మల్లేష్, సుర్వి నర్సింహ, మొగుదాల రమేష్, జక్కర్తి శేఖర్, బొబ్బిళ్ల రాజేందర్, వర్కాల రవి, చింతల తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.
ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొట్ల సంపత్, పుట్ట మల్లేషం, ఎగ్గిడి శ్రీశైలం, వెంటేష్, శ్రీరాములు, రాములు మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. శ్రీఅంజనేయ స్వామికి చందూరం, తమలపాకులతో అభిషేకాలు నిర్వహించారు.
రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ పుట్టహనుమాన్ దేవాయలంలో, రఘునాథపురం శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో హనుమాన్ దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పూజారి చలివేదుల రామకృష్ణ శర్మ , బల్ల దామోదర్, బిర్రు సుదర్శన్, ఎక్కలదేవి లక్ష్మయ్య, స్వర్గం బాలకిషన్, బిర్రు శ్రీనివాస్, పులిగిల్ల నర్సింహులు, నర్సింహులు, భిక్షపతి పాల్గొన్నారు.
మోటకొండూర్: మండలవ్యాప్తంగా మంగళవారం హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో హనుమాన్ ఆలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్, పీసరి తిరుమలరెడ్డి, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, గాజుల బాలరాజు, రేగు ఉపేందర్, భూమండ్ల సతీష్, నాగరాజు, మల్ల నవీన్, చంద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



మోత్కూరు : హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



సంస్థాన్ నారాయణపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న హనుమాన్ భక్తులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు జనగాం, వావిళ్లపల్లి గ్రామాల్లో మంగళవారం హనుమాన్ విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా హనుమాను విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ శంకరానందాస్వామిజీ పాల్గొన్నారు.
బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.
భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హిందూవాహిని తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఆనంద్, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, సుర్కంటి రంగారెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు గుండ్ల రాజుయాదవ్, డబ్బీకార్ సాహేశ్, బల్లా దుర్వాసులు, గంజి బస్వలింగం, వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కటకం తుకారాం, భజరంగ్‌దళ్ మండల కన్వీనర్ బడుగు శివకుమార్, పట్టణ అధ్యక్షుడు చిట్టిమల్ల ప్రవీణ్, తండ రమేశ్, బాలిని రాజ్‌కుమార్, వంశీధర్, అనిల్‌రాజ్, గోశిక భాను, గంజి నవీన్, గడ్డం మహేశ్,వంగూరి శివ, అందె మధు, కనకయ్య, ధనుంజయ్య, మురళి, రామ్‌ప్రసాద్, బడుగు బాలకృష్ణ, గజేంద్ర పాల్గొన్నారు.
మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హనుమాన్ భక్తులు శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంబోజు మహేందర్, బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, బిళ్లపాటి మహేందర్‌రెడ్డి, కొణతం నాగార్జున్‌రెడ్డి, కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, సతీష్, బుస్సా సోమనర్సయ్య, శ్రీనివాస్, రామనర్సింహ రెడ్డి, రాము, మోహన్‌రెడ్డి, మనోహర్, జనార్దన్ పాల్గొన్నారు.
గుండాల : మండల కేంద్రంతో పాటు పాచిల్ల, రామారం గ్రామాల్లో హనుమాన్ శోభా యాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎలుకట్టి శేఖర్, కొడవర్తి శేఖర్, వై.శ్రీకాంత్, ఎం.వెంకన్న, ఎస్.యాదగిరి, యుగేంధర్, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.
తుర్కపల్లి: మండల కేంద్రంలోని పాటిమీద హనుమాన్ దేవాలయంలో మంగళవారం హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య వనిత శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, నిఖిల్‌గౌడ్, పాపయ్య, బాలక్రిష్ణ, జగదీశ్, రఘు పాల్గొన్నారు.
బీబీనగర్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో మంగళవారం నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర పూజలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామాంజనేయులుగౌడ్, పింగళిరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, పెంటయ్య, అశోక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి : పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి : అంజనాద్రీ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి



మోటకొండూర్ : హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



గుండాలలో.. హనుమాన్ శోభా యాత్రలో పాల్గొన్న యువకులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

వలిగొండ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక పోలీసులు, పారామిలటరీ బలగాలతో కలిసి రెడ్లరేపాక క్రాస్ రోడ్డు నుంచి తొర్రూరు చౌరస్తా వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు శాంతియుత వాతావరణంలో తమ ఓ టుహక్కును వినియోగించుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మహేందర్‌లాల్ పాల్గొన్నారు.

వైభవంగా మహావీర్ రథోత్సవం



మహావీరుని రథోత్సవం నిర్వహిస్తున్న జైన దేవాలయ కమిటీ సభ్యులు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక జైన దేవాలయంలో మంగళవారం మహావీరుని రథోత్స వాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన జైన భక్తులు, మహిళలు హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జైన ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, గంగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న శ్రీనివాస్

భువనగిరి : పట్టణంలో మంగళవారం వీర హనుమాన్ విజయ యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రాల ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద ర్యాలీలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఖైరం కొండ వెంకటేష్, వడిచర్ల లక్ష్మి, ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, బాలరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు

భూదాన్‌పోచంపల్లి : నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషన ర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 1నుంచి నిషేధించనున్న 16రకాల వస్తువులను షాపు యజమానులు విక్రయిస్తే రూ.500 నుంచి రూ.5వేల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు.

కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలి



మోత్కూరు : సమావేశంలో పాల్గొన్న నాయకులు

భువనగిరి రూరల్ : ఈ నెల 25న జరుగనున్న కేసీఆర్ రోడ్ షోలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాస రమేష్ గౌడ్, రాజేశ్వర్‌రావు, కేశవపట్నం రమేష్, బల్గూరి మదుసూదన్‌రెడ్డి, కంచి మల్లయ్య, నర్సిరెడ్డి, జక్క రాఘవేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, సందెల సుధాకర్, అబ్బగాని వెంకటేశ్ గౌడ్, పిన్నం పాండు, పుట్ట వీరేష్ యాదవ్ పాల్గొన్నారు.
మోత్కూరు : ఈ నెల 25న భువనగిరి పార్లమెంటు పరిధిలో జరిగే కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. మంగళవారం ఆ పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ బస్సు యాత్రలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్లు కొణతం యాకూబ్‌రెడ్డి, తీపిరెడ్డి మేఘారెడ్డి, జిల్లా నాయకులు కొండా సోంమల్లు, మర్రి అనిల్‌కుమార్, దబ్బెటి శైలజ, మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగ శ్రీను, పానుగుల్ల విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్‌లు బత్తిని తిరుమలేష్, కడమంచి వస్తాద్, సింగిల్‌విండో డైరెక్టర్లు సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, గుంటి దేవా, కూరెళ్ల పరమేష్, ఎస్సీ సెల్ మున్సిపాల్టి అధ్యక్షులు చెడిపల్లి రఘుపతి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ కళ్యాణ్, మచ్చగిరి, నరేష్, అన్నెపు వెంకన్న, రాములు, విద్యాసాగర్, వెంకన్న, కనుకు రాజు, మచ్చగిరి, నితిన్, నర్సయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే



వలిగొండ : గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో మంగళవారం ప్రీ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ జంగమ్మలు ప్రొగ్రెస్ కార్డులు అందజేశారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పిల్లలకు వర్క్‌బుక్, డ్రాయింగ్ పరీక్షలు నిర్వహించారు. పేరెంట్ సమావేశం నిర్వహించి విద్యాబోధనలో వినియోగించిన ప్రీస్కూల్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ బడిఈడు పిల్లలను అందరినీ అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
వలిగొండ : మండలంలోని టేకులసోమారం, ఏదుళ్లగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసైన్మెంట్ యాక్టివిటీస్ లో ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రొగ్రెస్ కార్డులను అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ టీచర్ రేణుక , దుర్గా ,సుశీల , తల్లులు గర్భిణులు తదితరులు పాల్గొన్నారు .

మతోన్మాద పార్టీలను ఓడించాలి

బీబీనగర్: అవకాశవాద, మతోన్మాద పార్టీలను ఓడించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యం , పౌర హక్కులు ఉండాలంటే కేంద్రంలో ఇండియా కూటమి ఏర్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేష్, నర్సింహ, వెంకటేష్, రాజు మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

మోత్కూరు : ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు భీమవరపు వంశీకృష్ణ, బీఆర్ఎస్ 12వ వార్డు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ టంగుటూరి అజయ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కారుపోతుల వెంకన్న, సమీర్, జిట్టా నరేష్, ఉప్పలయ్య, రాజు, హనీఫ్, సోమరాజు, గణేష్, మహేష్, గిరిబాబు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడాలి

రామన్నపేట : పంటల సాగులో సేంద్రియ ఎరువులు వాడాలని ఏఓ పద్మజ అన్నారు. మంగళవారం ఇంద్రపాలనగరం రైతువేదికలో మదర్ థెరిసా రూరల్ డెవలప్‌మెంట్, రామన్నపేట రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సేంద్రియ సాగుపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూస బాలనర్సింహ, రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ జూనియల్‌ఫాదర్, ఆర్గానిక్ నిపుణులు డాక్టర్ పురుషోత్తంరావు, ఏఈఓ కిరణ్, ఎఫ్‌పీఓ అధ్యక్షుడు కళ్లెం భీమలింగం, సీఈఓ ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు పగుడాల వేణుగోపాల్, డైరెక్టర్లు గన్నెబోయిన విజయభాస్కర్, కరెకంటి మల్లయ్య, నరేందర్ వివిధసంస్థల ప్రతినిధులు చంద్రకళ, జాన్, సూర్య, ఉత్తమ రైతు రాంరెడ్డి పాల్గొన్నారు.

'చామల'ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



చౌటుప్పల్ : మాట్లాడుతున్న సంధ్యా రెడ్డి

చౌటుప్పల్: భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ కో–ఆర్డినేటర్ బొజ్జ సంధ్యారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన మండల, మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. 4లక్షల మెజార్టీ రావడం ఖాయన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మాగౌడ్, బోయ దేవేందర్, పబ్బు రాజు, చెన్నగోని అంజయ్య, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, సందగళ్ల సతీష్ పాల్గొన్నారు.
బొమ్మలరామారం : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, కల్లెం సాయి కుమార్ గౌడ్, మధుసూదన్, దినేష్, సురేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్



రాజాపేట : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్, నాయకులు

రాజాపేట : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో జరిగిన బీరప్ప పండుగలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థాయి మరిచి మాటలు మాట్లాడుతున్నారన్నారు. అభివృద్ధిపై ముఖ్యమంత్రిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సందిల భాస్కర్‌గౌడ్, సట్లు తిరుమలేష్, గుంటి మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, పల్లె సంతోష్ గౌడ్, కటుకం స్వామి, మ్యాక వెంకటేశ్వర్‌రెడ్డి, రామిండ్ల నరేందర్, డొంకెన మహేందర్‌గౌడ్, రేగు సిద్దులు, మల్లారెడ్డి, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని 'ఏ' గ్రేడ్ కింద పరిగణించాలి



రామన్నపేట : తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

రామన్నపేట : అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఏ గ్రేడ్‌కింద పరిగణించి కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోళ్లను వేగవంతం చేయాలని, దిగుమతులు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. గన్నీబ్యాగులు, లారీలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రమేష్, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, దాడి సుభాస్‌రెడ్డి, కట్ట లక్ష్మారెడ్డి, యాదగిరిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
గుండాల : అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం వెల్మజాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, ముత్తమ్మ, మల్లయ్య, వెంకటేష్, సంగి కొమురయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

వలిగొండ : సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మండలంలోని వర్కట్‌పల్లి లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారి ఐలయ్య, సిర్పంగి స్వామి, మెట్టు రవీందర్ రెడ్డి, ఆకుల మారయ్య, మాద్గుల వెంకటేశం, చిగురి నర్సింహా, మల్లేశం, జ్యోతిబసు పాల్గొన్నారు.
బొమ్మలరామారం : లోక్‌సభ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మచారి, మధుబాల, మల్లేష్, ఎల్లయ్య, పున్నమ్మ,భారతమ్మ, సీతారం, సత్నారి, రమేష్, బాలకృష్ణ, యాదయ్య పాల్గొన్నారు .

కార్మికులకు అండగా నిలిచే సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలి

భూదాన్‌పోచంపల్లి : నిరంతరం కార్మికులకు అండగా నిలిచే సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీపీఎంను గెలిపిస్తే ఈ ప్రాంతంలో నెలకొన్న మూసీ కాలుష్యం , సాగునీటి కాల్వల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, రైతు సంఘం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.